# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

గురువారం, 24 నవంబర్ 2022


## ఈనెల 25న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణి

### లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా అర్హులను ఎంపిక

### - జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారుకి

**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్:** నిర్మల్ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణిలో పూర్తిగా పారదర్శకత పాటించడం జరిగిందని,ఎవరు కూడా ఇండ్ల మంజూరిలో దళారులను ఆశ్రయించవద్దని, ఎవరైనా లబ్ధిదారులు నుండి డబ్బులు వసూలు చేస్తే వెంటనే అధికారులకు తెలియజేయాలని అన్నారు. బుధవారం జిల్లా పాలనాధికారి మినీ సమావేశం మందిరంలో నిర్వహించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల



పంపిణిపై అదనపు కలెక్టర్‌లు హేమంత్ బోర్కడే, రాంబాబులతో కలసి జిల్లా పాలనాధికారి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి ముష ర్రఫ్ ఫారుఖీ మాట్లాడుతూ తహసీల్దార్, సిబ్బందితో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు కై అత్యంత పారదర్శకంగా ప్రతీ ఇంటింటికి వెళ్లి దరఖాస్తులను పరిశీలించి విచారణ జరిపిన తరువాతనే అర్హులను గుర్తించడం జరిగిందని, ఇలా మూడు దఫాలుగా గృహాలను సందర్శించి వారి వివరాలను సేకరించడం జరిగిందని, అర్హుల జాబితా ను రెండు, మూడు దఫాలుగా వెరిఫై చేసిన తరువాత నే అర్హులైన జాబితాను తెలంగాణ స్టేట్ టెక్నికల్ సర్వీసెస్ హైదరాబాద్ కు పంపించడం జరిగిందని, వారి ద్వారా జరిపిన వెరిఫికేషన్‌లో 1726 మంది అర్హత గలవారిని గుర్తించిందని తెలిపారు.

**మిగితా 2వ పేజీలో....**

## సమర్థవంతమైన ప్రభుత్వ నిర్మాణంలో ఓటు హక్కు ప్రధానం

### - ఓటరు జాబితా పరిశీలకులు ఈ. శ్రీధర్

**మంచిర్యాల, నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్:**
ప్రజాస్వామ్యంలో సమర్ధవంతమైన, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో ప్రజల ఓటు హక్కు ప్రధానమైనదని ఓటరు జాబితా పరిశీలకులు, గిరిజన సంక్షేమశాఖ ప్రత్యేక ప్రభుత్వ కార్యదర్శి ఈ. శ్రీధర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి, జిల్లా అదనపు కలెక్టర్లు మధుసూదన్ నాయక్, బి.రాహుల్‌తో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, రాజన్న మండల అధికారులు, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం -2023 నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ జిల్లాలోని 902 - చెన్నూర్, 005- జిల్లంపల్లి, 004-మంచిర్యాల నియోజకవర్గాలలో ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో విధులు కేటాయించబడిన అధికారులు తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకూడదని, చేస్తున్న పనులను డాక్యుమెంట్ రూపంలో ఉంచుకోవాలని,



విజనర్లు, పాఠములు, రికార్డులు అన్ని సక్రమంగా నిర్వహిస్తూ జాగ్రత్తగా భద్రపరచాలన్నారు ఓటరు జాబితా ప్రక్రియ పారదర్శకంగా చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో పని చేయాలని, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు పనులపై పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి సంవత్సరం జనవరిలో ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని, అర్హత గల ప్రతి ఒక్కరు తమ

**మిగితా 2వ పేజీలో....**

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వ ప్రత్యేక కార్యక్రమాలు

### -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్:**
దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకుని దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.




బుధవారం జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల కళాశాల మైదానంలో మహిళ, శిశు, వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన దివ్యాంగుల జిల్లా స్థాయి క్రీడా పోటీలను జిల్లా సంక్షేమ అధికారి సావిత్రితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం దిశగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఇందులో భాగంగా దివ్యాంగులను ప్రోత్సహించే విధంగా ఈ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోటీలలో జూనియర్, సీనియర్ విభాగాలలో 100 మీటర్ల రన్నింగ్, జావెలిన్ త్రో, షార్ట్ పుట్, క్యారమ్ పోటీలు నిర్వహించడం జరిగిందని, ఈ పోటీలలో దివ్యాంగులు ఉత్సాహంగా పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి పి.సాంబశివరావు, స్కూల్ గేమ్స్ సెక్రటరీ మధుసూదన్, జిల్లా క్రీడల అధికారి, వ్యాయామ ఉపాధ్యాయులు, దివ్యాంగ క్రీడాకారులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి

### -జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**ఆదిలాబాదు, నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్:**
సమిష్టి సహకారం, కృషితో రాష్ట్ర జాతీయ స్థాయికి గ్రామాభ్యుదయం అభివృద్ధిలో గుర్తింపు రావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం రోజున ఇచ్చోడ మండలం ముక్తా (కే) గ్రామంలో సోలార్ విద్యుత్, డిజిటల్ గ్రంథాలయం. బృహత్ పల్లె ప్రకృతి వనం లను కలెక్టర్ ప్రారంభించారు. తొలుత గ్రామపంచాయితీ ఆవరణలో ఏర్పాటు చేసిన సోలార్ ప్యానల్స్ ను సందర్శించి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం సోలార్ వినియోగం తో గ్రామంలోని విధి లైట్ల కోసం ఏర్పాటు చేసుకొని విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవడం గ్రామస్తుల సమిష్టి సహకారం అని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉత్తమ అవార్డులను గత రెండు సంవత్సరాల నుండి ముకా(కె) గ్రామానికి రావడం జిల్లాకు, రాష్ట్రానికి గర్వకారణం అని అన్నారు. జిల్లాలో మరిన్ని గ్రామపంచాయితీలను ఆదర్శ గ్రామాలుగా తీర్చి దిద్దాలని అధికారులకు సూచించారు. అందుకు అవసరమైన శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సోలార్, ప్యానల్ లపై విస్తృత ప్రచారం నిర్వహించాలని అన్నారు. అనంతరం 2019 -22 సంబంధించి ముక్తా (కే) గ్రామంలో పల్లె ప్రగతి, సోలార్ లైటింగ్, ఒడిప్ ప్లస్ మాడల్ గ్రామం, డిజిటల్ లైబ్రరీ, నగదు రహిత లావాదేవీలు, బృహత్ పల్లె ప్రకృతి వనం వంటి కార్యక్రమాల నిర్వహణతో పాటు దేశ, రాష్ట్ర స్థాయిలో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించడం వంటి అంశాలకు ముక్తా (కే) గ్రామపంచాయతి గుర్తింపు పొందిన సందర్భంలో సర్పంచ్ గాడ్డి మీనాక్షి సుభాష్ లకు కలెక్టర్, అదనపు కలెక్టర్ జ్ఞాపిక ప్రధానం చేశారు. అనంతరం గ్రామంలోని యువతి యువకుల సహకారం కోసం, ఉపాధి అవకాశాల నిమిత్తం ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీని కలెక్టర్ ప్రారంభించారు.

**మిగితా 2వ పేజీలో....**

## సమర్థవంతమైన ప్రభుత్వ నిర్మాణంలో ఓటు హక్కు ప్రధానం

మొదటి పేజీ తరువాయి...

ఓటు నమోదు చేసుకోవాలని, ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. జిల్లా, నియోజకవర్గాలలో స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడంలో అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు సమన్వయంతో కలిసి పని చేయాలని, నూతన ఓటర్ల నమోదు ఓటరు జాబితా సవరణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల ఆదేశాల ప్రకారం డిసెంబర్ 8వ తేదీ వరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం -2023 చేపట్టి జనవరి 1, 2023 నాటికి 18 సం॥ల వయస్సు నిండిన పౌరులను ఓటర్లుగా నమోదు చేయడం జరుగుతుందని, జనవరి 6, 2023న ఓటర్ల తుది జాబితా జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రచురించేలా ఏర్పాటు చేయం జరుగుతుందని తెలిపారు. విడుదల చేసిన ముసాయిదా ఓటరు జాబితాపై డిసెంబర్ 8వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నూతనంగా ఓటు నమోదు చేసుకునేవారు ఈ నెల 26, 27, డిసెంబర్ 3, 4 తేదీలలో ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటరు నమోదు కొరకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 26న అభ్యంతరాలు, దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఓటర్ల నమోదుకు గతంలో జనవరి 1వ తేదీని ప్రామాణికంగా తీసుకోవడం జరిగిందని, ఈ సంవత్సరం నుండి జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1 తేదీలను ప్రామాణికంగా తీసుకొని 18 సం నిండిన ప్రతి ఒక్కరు తమ వివరాలను ఓటరు జాబితాలో నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఆన్లైన్లో eci.gov.in, nvsp in. voterpomaliac gov.in, ceotelangana.nic.in వెబ్ సైట్ల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఓటర్లు తమ మొబైల్ ద్వారా హెల్ప్ లైన్ ను డౌన్లోడ్ చేసుకొని దరఖాస్తు చేసుకోవచ్చని కలిపారు. అర్హత గను ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, రాజన మండల అధికారులు, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీలను ఆదర్శ గ్రామాలుగా తీర్చి దిద్దాలి

మొదటి పేజీ తరువాయి...

మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం. లను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు పరచడంతో పాటు సమాజ శ్రేయస్సుకు సామాజిక సహకారం అందిస్తూ అభివృద్ధిపథంలో పయనిస్తున్న గ్రామపంచాయితీ ఆదర్శం అని అన్నారు. రానున్న కాలంలో మరిన్ని కొత్త విషయాలతో గ్రామాభివృద్ధికి దోహదపడేలా కార్యక్రమాలను రూపొందించాలని సూచించారు. అనంతరం బృహత్ పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి మొక్కల ను నాటారు. నీటి వసతి కల్పనకు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ, పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా వినియోగిస్తూ రోల్ మాడల్ గా ముక్త(కి). గ్రామపంచాయితీ అభివృద్ధి చెందుతున్నదని అన్నారు. ఇంకుడుగుంతలు, మరుగుదొడ్లు, మొక్కల పెంపకం, సీసీ టీవీ ల ఏర్పాటు, సోలార్ వినియోగం, ఆర్థిక సంవృద్ధి, సామాజిక కార్యక్రమాలు నిర్వహించడంలో గ్రామస్తుల సహకారం అభినందనీయమని అన్నారు. కొత్త కొత్త ఆలోచనలతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పరుస్తూ దేశంలోనే ఉత్తమ గ్రామపంచాయతి గా ఎదగాలని అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ మాట్లాడుతూ, వందశాతం మొక్కలు నాటి సంరక్షుయించడం, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడం, ఎరువు తయారీ, డిజిటల్ లావాదేవీలు, కరోనా సమయంలో నియమాలు పాటించడం, బృహత్ పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేసుకోవడం వంటి కార్యక్రమాల అమలులో దేశస్థాయిలోనే గుర్తింపు రావడం సంతోషకరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రీతం రెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి శ్రీనివాస్, అదనపు డిఆర్డిఓ రవీందర్ రాథోడ్, ఎంపీడీఓ రామ్ ప్రసాద్, తహసీల్దార్ మోహన్ సింగ్, ఎంపీటీసీ సుభాష్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 25న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేయాలని, ఈ నెల 25 వ తేది శుక్రవారం 9.00 గంటలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ను లబ్దిదారులకు లాటరీ ద్వారా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ పథకం నిరుపేదలకు సొంత ఇల్లు ఉండాలనే సదుద్దేశంతో ఈ పథకాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. ఈ పథకం లో భాగంగా బెంగల్ పేట్, నగనాయిపేట్ లో నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను శుక్రవారం స్థానిక తిరుమల గార్డెన్, దివ్యాగార్డెన్, రాజరాజేశ్వర్ గార్డెన్ లో లబ్ధిదారులకు లాటరీ పద్ధతి ద్వారా ఇళ్ల కేటాయించడం జరుగుతుందని పేర్కొన్నారు. బంగల్ పేట్, నగునాయిపేట్ లలో మొత్తం 34 వార్డులలో 1248 ఇళ్లను అర్హులైన వారికి కేటాయించడం జరుగుతుందని, కొట్ల 8 వార్డులలో 478 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం పనులు ఫైనల్ దశ లో ఉందని పూర్తి కాగానే అర్హులైన లబ్ధిదారులకు లాటరీ ద్వారా కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎంఆర్ఓ సుభాష్ చందర్, డిసిఓ శ్రీనివాస్, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ ప్రథమ మహా సభలు జయప్రదం చేయండి

**ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్:**

కుమురం భీం జిల్లా సిఐటియు ప్రథమ మహాసభలు డిసెంబర్ 3వ తేదీన ఆసిఫాబాద్ లోని ప్రేమలో గార్డెన్ లో జరుపుటకు నిర్ణయించడమైనది. మహాసభలకు వివిధ రంగాల నుండి గ్రామ గ్రామాలలో ఉన్న అన్నిరంగాల సంఘటిత, అసంఘటితరంగ కార్మికులు, ఆశ,అంగన్వాడి, మధ్యాహ్నం భోజనం, గ్రామపంచాయతీ, హెల్త్ డిపార్ట్మెంట్ సెకండ్ %ూచీవీ%, గ్రామ సేవకులు, ఐకెపి వివోఏలు, ఫీల్డ్అసిస్టెంట్స్, ప్రభుత్వరంగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, డైలీ వైస్ వర్కర్స్,పార్ట్టైంవర్కర్స్, ఆశ్రమ హాస్టల్ వర్కర్స్, భవన నిర్మాణ రంగ, హమాలీ కార్మికులు, ఆల్ షాపు వర్కర్స్, ఫోర్ వీలర్ డ్రైవర్స్, ఆటో ట్రాలీ రంగాలలో పనిచేస్తున్న కార్మికులు మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికులు, మరియు ఇతర రంగాల కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చిసీఐటీయూ కొమురంభీం జిల్లా ప్రథమ మహాసభలన ుజయప్రదంచేయాలని పేరుపేరునా ప్రతి ఒక్క రంగంలో పనిచేస్తున్న కార్మికులకువిజ్ఞప్తిచేస్తున్నాం.సిఐటియు ఆధ్వర్యంలో గత అనేక పోరాటాలు నిర్వహించి ప్రభుత్వవిధానాలకువ్యతిరేకంగా, కార్మిక హక్కుల సాధన కోసం, స్థానిక సమస్యల పరిష్కారంకోసం, %ఎఙబ% చేసిన ఉద్యమాలలో మీరంతా పాల్గొని జయప్రదం చేసుకోవడం జరిగింది.కేంద్రరాష్ట్రప్రభుత్వాలు కార్మిక వర్గం మీద తీవ్ర దాడిచేస్తున్నాయి,కార్మికహక్కులను కాలరాయడంతోపాటు, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించే విషయంలో, ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ,ఈఎస్ఐ ,పిఎఫ్,సౌకర్యాలను కార్మికులకు కల్పించకపోవడం, సుప్రీంకోర్టు చెప్పిన తీర్పులను బేఖాతరు చేస్తూ, కార్మికులకుపెరుగుతున్న ధరలకు అనుగుణంగా 26 వేల రూపాయలను ఇవ్వకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేయడం, సమానపనికిసమానవేతనాలను అమలు చేయకపోవడం, షెడ్యూల్ పరిశ్రమలలో జీవోలను విడుదల చేయక, షెడ్యూల్ పరిశ్రమ కార్మికులకు వేతనాలు పెంచక తీవ్రఇబ్బంది చేయడం, అంతే కాకుండా అనేక సమస్యల పరిష్కారం కోసం, కొమురం భీం జిల్లాలో ఉన్న కార్మిక వర్గాన్ని సిఐటియు సంఘటితం చేస్తూ, రానున్న కాలంలో ఐక్య పోరాటాలను రూపొందించుకోవడం కొరకు,కార్మికులహక్కుల సాధనకోసం , ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, భవిష్యత్తు ఉద్యమాలనునిర్మాణంచేయడంకోసం, సిఐటియు ప్రథమ మహాసభలు వేదికకానున్నాయి. అందుకనేకార్మికవర్గంముక్తకంఠంతో తమహక్కులసాధన కోసం, జరుగుతున్నసిఐటియు జిల్లామహాసభలలో కార్మికులు ఐక్యంగాపాల్గొనాలి.ఆసిఫాబాద్ కొమురం భీం జిల్లా కేంద్రంలోని ప్రేమల గార్డెన్లో డిసెంబర్ 3వ తేదీన 10 గంటలకు సిఐటి జిల్లా మహాసభలో ప్రారంభం కానున్నాయి. కావున జిల్లావ్యాప్తంగా కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని విజ్ఞప్తి చేస్తుంది. ఈ ప్రెస్ మీట్ లో పాల్గొన్న నాయకులు రాజేందర్ సిఐటియు జిల్లా కార్యదర్శి, బాలకిషన్ భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు, కమలాకర్ మేస్త్రి భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అటవీ అధికారిని హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి

**జన్నారం, నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్:**

ఖమ్మం జిల్లాలోని అటవీ అధికారిని హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి అని మండల అటవీ సిబ్బంది నిరసన ర్యాలీ నిర్వహించారు. బుధవారం రోజున జన్నారం మండల అటవీ సిబ్బంది అధ్వర్యంలో మండలకేంద్రంలో నిరసన ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉన్నతాధికారుల



ఆదేశాలమేరకు మేము విధులు నిర్వహిస్తామని మా స్వంత నిర్ణయాలు ఏమి ఉండవని మేము విధులు నిర్వహిస్తున్న సమయంలో మాపై అకారణంగా దాడులు చేయడం ఎంతవరకు సమంజసం అని వారు వాపోయారు. ఖమ్మం జిల్లాలోని చంద్రుగొండ అటవీ క్షేత్రాదికారి చలమల శ్రీనివాస రావును ఆ ప్రాంతంలోని గొత్తి కోయలు అతి దారుణంగా హత్య చేశారని ఇది చాల దారుణమని ఈ హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. మాకు బద్రత లేకుండా పోతుందని విధి నిర్వహణలో ఈ విదంగా జరిగితే మాకు మమ్మల్ని నమ్ముకొని ఉన్న మా కుటుంబాలకు ఏమి దిక్కు అని వారు వాపోయారు. ఈ సమస్యపై సమగ్ర విచారణ జరిపించి మరోసారి ఇటువంటి పరిణామాలు జరగకుండా ప్రభుత్వం కటిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అటవీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాది కల్పించాలి

**వాంకిడి, నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్:**

మండలంలో జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాది హామీ పనులు కల్పించాలని డీఆర్డీవో ఏపీడీ కుటుంబరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పనులు. హరితహారం నర్సరీల నిర్వహణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు నర్సరీల నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించి. హరితహారం మొక్కల సంరక్షించుకోవాలన్నారు. ఉపాధి హామీ పనులను గుర్తించడంతో పాటు కూలీలకు పని కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అంతకు ముందు పలు గ్రామాల్లో పర్యటించి భారీ వర్షాలకు నర్సరీలను పరిశీలించారు. అలాగే కూలీ జాబ్ కార్డు అందజేసి. ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి. ఎంపీవో శివ్ కుమార్ తదితరులున్నారు.



## రేషన్ డీలర్ల మండల నూతన కమిటీ ఎన్నిక

**చింతలమానేపల్లి,నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండల నూతన రేషన్ డీలర్ల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులు రంగయ్య అధ్యక్షులు భీంకరి నారాయణ,ఉపాధ్యక్షులు ప్రమీల,ప్రధాన కార్యదర్శి రామయ్య,ప్రచార కార్యదర్శి జగతి మండల్,కోశాధికారి సదాశివ్ లను ఎన్నుకున్నారు.

సూర్య



## ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

**ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్:**
బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ పవీణ్ కుమార్ 55వ జన్మదిన వేడుకలను బుధవారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని బీఎస్పీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బీఎస్పీ నియోజక వర్గ అధ్యక్షుడు బుక్యా రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు జిల్లా అధ్యక్షుడు ఆకుల సంతోష్ కుమార్ తో పాటు, జిల్లా ఇంఛార్జ్ పొచన్న ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు. బీఎస్పీ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బహుజన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. %=ూ% ప్రవీణ్ కుమార్ అన్నారు. ప్రజా నేత మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజల దీవనలు ఎల్లప్పుడూ వారితో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు మద్దసి హుస్సేన్, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు అఖిల్, అశోక్, నితీష్, మనోహర్, సంతోష్, చరణ్, సుభాష్, మురళి, భీం రావ్, సాజిద్, బిర్సా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు పోస్ట్ ఆఫీస్ సేవలు వినియోగించుకోవాలి

**లక్షెట్టిపేట, నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్:**
ప్రజలు పోస్ట్ ఆఫీస్ సేవలు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సూపరింటెండెంట్ కెబిఆర్ ప్రసాద్ అన్నారు. బుధవారం గుల్లకోట లోని పోస్ట్ ఆఫీస్ సందర్శించి



నూతన ఫర్నిచర్ ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అయన ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పొదుపు ఖాతా , నెలవారీ పొదుపు, ఫిక్సడ్ డిపాజిట్, రూరల్,పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్సు, సుఖన్య సమృద్ధి ఖాతా, టాటా ఏఐజి పాలసీస్, ఇండియా పోస్ట్ ప్రెమెంట్స్ బ్యాంకు, ఆధార్ పేమెంట్స్ తదితర పోస్టల్ సేవలను వినియోగించుకోవాలని వాటిపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం రూరల్ ప్రాంతంలో ప్రజలకు బిపిఎమ్ఎస్ తిరుపతి రెడ్డి అందిస్తున్న సేవలను గుర్తించి అభినందించారు. అనంతరం బిపిఎమ్ఎస్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. ఇక్కడి సేవలను గుర్తించి ఫర్నిచర్ ని ఆఫీస్ కి అందించినందుకు సూపరింటెండెంట్ కెబిఆర్ ప్రసాద్ కి కృతజ్ఞతలు తెలుపుతూ... పై అధికారులు సహకరిస్తే మరెన్నో సేవలు ప్రజలకు నేను చేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. ప్రజలందరూ పోస్టల్ సేవలు ఉపయోగించుకుని తమకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దొనబండ ఎస్పిఎమ్ చీర్ల సుప్రియ, గ్రామ సర్పంచ్ గొల్ల రవీందర్, పంచాయతీ సెక్రెటరీ సురేష్, కమిటీ ఇంచార్జ్ గుర్రాల రాజారెడ్డి, ఉపసర్పంచ్ మల్లేష్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ సత్య సాయి బాబా జయంతి సందర్భంగా పండ్లు పంపిణీ

**ఖానాపూర్, నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్:**
నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో శ్రీ సత్యసాయిబాబా 97వ



జయంతిని పురస్కరించుకొని ఐఆర్టి సెంటర్లో మానసిక వికలాంగ విద్యార్థులకు ఎంపీడీవో కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ మదన్ మోహన్ గౌడ్ పండ్లు పంపిణీ చేసినారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్య సాయిబాబా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను చేసినాడని, ప్రస్తుతం కూడా సత్యసాయిబాబా పేరు మీద సామాజిక సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు.

## ఖానాపూర్ పట్టణంలో నకిలీ నోట్ల కలకలం

**ఖానాపూర్ క్రైమ్, నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్:**
నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో నకిలీ నోట్లు కలకలం రేపుతున్నాయి. పట్టణంలోని ఒక షాపులో ఒకే నెంబర్ గల రెండు వందల రూపాయల నోట్లు మూడు లభ్యం కావడంతో షాపు యజమాని పోలీసు వారికి సమాచారం అందించారు. వ్యాపారంలో ఎవరిచ్చారో తెలియదని షాపు యజమాని తెలిపినారు. ఇంకా




పట్టణంలో నకిలీ నోట్లు చలామణి అవుతున్నాయనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నకిలీ నోట్లను గుర్తించలేని అమాయక ప్రజలు లబోదిబోమంటున్నారు. నకిలీ నోట్లు ఎలా గుర్తించాలో తమకు తెలియదని, తమకు ఎవరైనా నకిలీ నోట్లు ఇస్తే తాము నష్టపోవాల్సి వస్తుందని అంటున్నారు. నకిలీ నోట్ల వలన తమపై ఎక్కడ కేసులు బుక్ అవుతాయో నాని భయభ్రాంతులకు గురవుతున్నారు.

## ఓటరు జాబితా సవరణ పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం**

**ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్:**
ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సహకారం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో కాగజ్నగర్ ఆర్. డి. ఓ. రాజేశ్వర్ తో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల సవరణలో



భాగంగా ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన జాబితా తయారు చేసేందుకు సంబంధిత అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమన్వయంతో పనిచేయాలని, బూత్ స్థాయి అధికారుల పాత్ర చాలా కీలకమైనదని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు నమోదు చేసుకునే విధంగా జిల్లాలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జాబితాలో పేరు, చిరునామా ఇతర వివరాలు సవరణ కొరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని, బూత్ స్థాయి అధికారుల వద్ద ఓటరు జాబితా అందుబాటులో ఉంటుందని, ప్రతి ఒక్కరూ తమ వివరాలను ఒకసారి సరిచూసుకోవాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేయాలి

**పెంచికల్ పేట్, నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్ :**
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కుమురం భీం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పెంచికల్ పేట్ మండలంలో తహసీల్దార్ సరిత కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెంచికల్ పేట్ మండల్ ఏర్పడి ఏడు సంవత్సరాలు గడుస్తున్న నేటికి మండల కేంద్రంలో జూనియర్ కాలేజీ మంజూరు చేయలేదని,దీని ద్వారా విద్యార్థులు చాలా దూర ప్రయాణాలు చేసి చదువుకుంటున్నారని,వెళితే కాగజ్ నగర్ వెళ్ళాలి లేదా బెజ్జూర్ కు వెళ్ళాల్సిన పరిస్థితి ఉందని . దీని వల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, అది కాకుండా ఆర్టీసీ బస్సులు టైం కి రాకపోవడం వలన ఒక్కొక్క రోజు కాలేజీకి వెళ్ళలేని పరిస్థితి తద్వారా విద్యార్థులు తరగతులు కోల్పోతున్నారని అన్నారు . అదే కాకుండా బస్ చార్జెస్ విపరీతంగా పెంచారని బస్సు మిస్ అవుతే ప్రైవేటు వెహికల్స్ కి



వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, విద్యార్థుల భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని పెంచికలపేట మండల కేంద్రంలో గవర్నమెంట్ జూనియర్ కాలేజీని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెంచికల్ పేట్ మండల కేంద్రంలో ఉన్నటువంటి కేజీబీవీ హాస్టల్లో నాన్ టీచింగ్ స్టాఫ్ లేక విద్యార్థులకు చాలా ఇబ్బందిఉన్నదని,దీనివలన విద్యార్థి వెంటనే నాన్ టీచింగ్ స్టాఫ్ ని భర్తీ చేయాలని కోరుతున్నామనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, జిల్లా ఉపాధ్యక్షులు మీసారి చిరంజీవి,జిల్లా సహాయ కార్యదర్శి డోకె నవీన్, మండల నాయకులు ,అంజలి,స్పందన, గౌతం,ప్రవీణ్ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## వైకుంఠధామం ఏర్పాటుకు చేయాలి

**రామకృష్ణాపూర్, నవంబర్ 22,సూర్య మేజర్ న్యూస్:**
రామకృష్ణాపూర్ మున్సిపాలిటీలో వైకుంఠధామం ఏర్పాటు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సమితి సభ్యులు, బీసీ సాధన హక్కుల సమితి జిల్లా అధ్యక్షులు వనం సత్యనారాయణ డిమాండ్ చేశారు. రామకృష్ణాపూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీ ఏర్పాటయి సంవత్సరాలు గడుస్తున్న క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో వైకుంఠధామం లేకపోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇటు సింగరేణి సంబంధిత అధికారులు గానీ, అటు మున్సిపాలిటీ అధికారులు గానీ వైకుంఠధామం ఏర్పాటు విషయంలో చొరవ చూపకపోవడం బాధాకరమన్నారు. వైకుంఠధామం లేకపోవడం వల్ల పట్టణంలోని ప్రజలందరూ తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వైకుంఠధామం ఏర్పాటు కృషి చేయాలన్నారు. లేనిపక్షంలో వైకుంఠధామం ఏర్పాటుకై రానున్న రోజుల్లో పాదయాత్ర చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కౌన్సిల్ సభ్యుడు రాజలింగు మోతే తదితరులు పాల్గొన్నారు.



సూర్య

గురువారం 24 నవంబర్ 2022

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**ఆదిలాబాదు, నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్:**

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా వికలాంగులకు వివిధ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని, క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం రోజున స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియం లో జిల్లా స్థాయి వికలాంగుల క్రీడోత్సవాలను



కలెక్టర్, మునిసిపల్ చైర్మన్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని వికలాంగులకు నిర్వహిస్తున్న క్రీడలలో ఉత్సాహంగా పాల్గొనాలని అన్నారు. జూనియర్, సీనియర్ స్థాయిలో వివిధ పోటీలను నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో పాల్గొని విజయం సాధించాలని అన్నారు. 10 నుండి 54 సంవత్సరాల వయసు కలిగిన వికలాంగులు క్రీడా పోటీలలో పాల్గొన వచ్చని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా కరోనా కారణంగా పోటీలను నిర్వహించు కోలేక పోయామని తెలిపారు. ఈ క్రీడలలో ఎక్కువ మంది పాల్గొని విజయవంతం చేయాలని, వైద్య శాఖ ద్వారా మెడికల్ సహకారం అందించడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, జిల్లా యంత్రాంగం సహకారం అందిస్తుందని తెలిపారు. మునిసిపల్ చైర్మన్ ప్రేమేందర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పరంగా నిర్వహించే క్రీడలలో ప్రతి ఒక్క వికలాంగులు పాల్గొనాలని అన్నారు. అనంతరం క్రీడా పోటీలను కలెక్టర్, మునిసిపల్ చైర్మన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమేష్ రాథోడ్, జిల్లా సంక్షేమ అధికారిణి మిల్కా, జిల్లా యువజన సంక్షేమ అధికారి వెంకటేశ్వర్లు, ఒలంపిక్ జిల్లా అధ్యక్షులు బి. గోవర్ధన్ రెడ్డి, పార్థ సారథి, దివ్యంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, కోచ్ లు, వికలాంగులు, పాల్గొన్నారు.

# విచారణలో ఉన్న కేసుల శాతాన్ని తగ్గించుటకు పోలీస్ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి

## -జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్

**నిర్మల్ ప్రతినిధి, నవంబర్23, సూర్య మేజర్ న్యూస్:**




నిర్మల్ జిల్లా ఎస్పీ సిహెచ్.ప్రవీణ్ కుమార్ జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ హాల్‌లో బుధవారం పోలిస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశంలో ముందుగా ఎస్పీ ప్రవీణ్ కుమార్ పోలీస్టేషన్ల వారీగా గతంలో పోలీస్టేషన్లలో నమోదైన కేసుల వివరాలను పోలీస్ అధికారులను అడిగి తెలుసుకొన్నారు. గడిచిన నెల కాలంలో ఆయా పోలీస్ స్టేషన్ లలో నమోదు అయిన కేసులను సమీక్షించి నమోదు, డిస్పోసల్ అయిన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా గత నెలలో ఆయా పోలీస్ స్టేషన్ లో స్థాపించిన సిసి కెమెరాలపై అరా తీశారు. సీసీ కెమెరాల స్థాపనకు ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని సూచించారు. ఆయా సర్కిల్ వారీగా నమోదు అయిన గ్రేవ్ కేసులను సమీక్షించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలిస్ స్టేషన్ లో పెండింగ్ లో ఉన్న యూఐ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలనీ కేసులను ఎప్పటికప్పుడు చేదించి బాధితులలో నమ్మకం పెంచుకోవాలని, కోర్ట్ విదులు నిర్వహించే పోలిస్ అధికారులు సమర్దవంతంగా పని చేసి కన్వెక్షన్ రేటు పెంచాలని, అందుకు గాను సాక్షులను సరైన విదంగా ప్రవేశపెట్టాలని అవసరమైతే మేజిస్ట్రేట్, పిపి సూచనలు తీసుకోవాలని పోలిస్ అధికారులకు సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా సిసి కెమెరాల ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్ళి వారికీ అవగాహనను మరింత పెంచి సిసి కెమరాలను ప్రజలే స్వచందంగా ముందుకు వచ్చి ఏర్పాట్లు చేసుకునేటట్లు కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. స్టేషన్ కి వచ్చే పిర్యాది దారుల పట్ల మర్యాదగా వ్యవహరిస్తూ వారి సమస్య ఏంటో ఓపికగా తెలుసుకొని వారికి సరైన మార్గం సూచించడం రిసెప్షన్ సిబ్బంది యొక్క బాధ్యత అని అన్నారు. ఆస్థి సంబంధిత నేరాలు జరగకుండా ముందస్తు సమాచార సేకరణ చేస్తూ, ముమ్మర రాత్రి గస్తీ, పెట్రోలింగ్ నిర్వహించాలి అని అన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది బాధ్యతతో విధులు నిర్వహించడం ద్వారానే ప్రజల మన్ననలు పొందుతారని జిల్లా ఎస్పీ గారు అన్నారు. ఫిర్యాదులపై త్వరగా చర్యలు తీసుకుని బాధితులకు బరోసా కల్పించాలి, ఈ సందర్బంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఇన్స్పెక్టర్ లకు, ఎస్ఐలకు, సిబ్బందికి ప్రశంస పత్రాలు అందించినారు.ఈ సమావేశం లో ఎఎస్పీ కిరణ్ ఖరే , డిఎస్పీ జీవన్ రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ రమేష్, డీసీఆర్బీ, సిసిఎస్ ఇన్స్పెక్టర్ కుమరస్వామి, సిఐలు శ్రీనివాస్, అజయ్ బాబు, వినోద్, వెంకటేష్, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సైలు, ఐటీ సెల్ ఎస్ఐ రవి కుమార్ పాల్గొన్నారు.

# సమస్యాత్మక ప్రాంతాల్లో గ్రామసభలకు పోలీస్ బందోబస్తు

## - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 23, సూర్య మేజర్ న్యూస్:**

పోడు భూములకు సంబంధించి జిల్లాలో సమస్యాత్మక ప్రాంతాల్లో గ్రామసభల నిర్వహణ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అటవీ అధికారులకు భరోసా ఇచ్చారు. అటవీ రెంజ్ అధికారి శ్రీనివాసరావు హత్యను నిరసిస్తూ అటవీ అధికారులు కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అటవీ అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పోడు భూముల గ్రామ సభల కు సమస్యత్మక ప్రాంతాల్లో పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీనికోసం జిల్లా ఎస్పీ తో పాటు ఇతర అధికారులతో సమావేశం నిర్వహించినట్లు వివరించారు అటవీ రేంజ్ అధికారి శ్రీనివాసరావు హత్యకు గురికావడం బాధాకరమని తెలిపారు. జిల్లాలో పోడు భూములకు సంబంధించిన విషయాలను గ్రామ సభలో



వెల్లడించకూడదని గ్రామసభ తుది తీర్పు ఇచ్చేది కాదని వెల్లడించాడు అధికారులకు ఉన్న అభ్యంతరాలు సబ్ డివిజనల్ స్థాయి కమిటీకి రాతపూర్వకంగా అందించాలన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో అధికారులు చేసిన సర్వే ను అభినందించారు. ఇదే సందర్భంలో అటవీ అధికారులు కల్పించుకొని ప్రజల దృష్టిలో తమను అపరాధులను చేయకూడదని సూచించగా పోడు భూముల పట్టాలు ఇవ్వడం అటవీ అధికారుల పని కాదని కలెక్టర్ స్థాయిలో పట్టాలు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ఇదే విషయాన్ని గ్రామ సభలో కూడా సూచించాలని తెలిపారు. గ్రామ సభను బహిష్కరిస్తామని అటవీ అధికారులు తెలుపగా సబ్ డివిజనల్ లెవెల్ కమిటీకి నివేదిక సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి దినేష్ కుమార్, టీఎన్జీవో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు పోచయ్య, రాజశేఖర్, అటవీ శాఖ రేంజ్ అధికారులు, యూనియన్ సభ్యులు అటవీ ఉద్యోగులు పాల్గొన్నారు

# భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జన్మదిన వేడుకలు

**నస్పూర్, నవంబర్23, సూర్య మేజర్ న్యూస్:**



భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 97వ జన్మదిన సందర్భంగా సిసిసి, శ్రీరాంపూర్ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో జన్మదినోత్సవ వేడుకలలో భాగంగా శ్రీ సత్య సాయి గాయత్రి కర్పూర హోమం జరిగాయి. ఈ జన్మదినోత్సవ వేడుకలకు సేవ అధ్యక్షురాలు శ్రీమతి రాధా కుమారి గారు ముఖ్యఅతిథిగా విచ్చేసి పేదవారికి అమృత కలశాలు, దుప్పట్లు అందజేశారు. మానవసేవే మాధవసేవ మరియు 21వ శతాబ్దంలో మానవతా విలువల పాత్ర అనే అంశములపైలి జరిగిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను మెమొంటోలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు రాధా కుమారిమాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవ సమితి వారు ప్రపంచవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అనేక ప్రాంతాలలో పేదవారికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఈ విధంగా ప్రతి ఒక్కరు సేవా భావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సత్యసాయి సేవా సమితి సిసిసి మరియు శ్రీరాంపూర్ ఏరియా కన్వీనర్ శ్రీ కృష్ణ కిషోర్ గారు మాట్లాడుతూ ఈ జన్మ దినోత్సవ వేడుకలకు రాధా కుమారి, ఇతర అధికారులు పాల్గొనడం చాలా సంతోషకరమైన విషయమని చెప్పారు. సాయి వృద్ధాశ్రమంలో, భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మందిరము మరియు దుబ్బపల్లి లోని పాఠశాలలో అన్నదానం చేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీనివాస రావు దంపతులు, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి దంపతులు, ఏవీ రెడ్డి దంపతులు, డిజిఎంలు శివ రావు,నాగేశ్వరరావు, గోవిందరాజు, డివి రావు దంపతులు, నుక రమేష్ దంపతులు, మహిళా కన్వీనర్ ఉమారాణి, నాగమణి, విజయ, మంజు, సుజాత, భాస్కర, సురేష్, మల్లారెడ్డి,రాజేశం, రాజేందర్, పోషం, సురేందర్, శ్రీనివాస్, రావిరమేష్, రామకృష్ణ పాల్గొన్నారు.

## కళాశాలలో కొనసాగుతున్న ఉచిత మధ్యాహ్న భోజనం

**కౌటాల నవేంబర్ 23 సూర్య మేజర్ న్యూస్**

కళాశాల విద్యార్థులకు కోనేరు చారిటబుల్ట్ స్ట్ వారి ఆధ్వర్యంలో కౌటాల ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు నిర్వహిస్తున్న ఉచిత మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వడ్డిస్తున్న ఎంపిపి విశ్వనాథ్ ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు అజ్మత్ అలీ ఉప సర్పంచ్ తిరుపతి నాయకులు నహీం అహ్మద్ బిట్టుపెళ్ళి సంతోష్ రమేష్ డబ్బ గొపాల్ అగయ్య విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## సబ్ జూనియర్ జిల్లా స్థాయి కబడ్డీ ఎంపిక పోటీలు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 23నవంబర్ సూర్య మేజర్ న్యూస్.**

కబడ్డీ అసోసియేషన్ ఆ ధ్వర్యంలో ఈ నెల 25 స్కూల్ గ్రౌండ్ ఆసిఫాబాద్ 16ఇయర్స్ బాల బాలికలకు కబడ్డీ ఎంపిక పోటీలు జరుగుతాయి ఆసక్తి గల క్రీడా కారులు డిశంబర్ 31తేదీ లోపు 16ఇయర్స్ ఉండి 55కేజీ ల బరువు ఉండి తమ ఆధార్ కార్డు మరియు 30రూపాయలు ఎంట్రీ పీజు ఒక పాస్ సైజ్ ఫొటో తీసుకొని %ూజు%. ఆత్రం లింగు కు ఉదయం 9గంటలకు రిఫోర్ట్ చేయాలి అని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు జెడ్పీ చైర్ పర్సన్ కోవ లక్ష్మి ఉమ్మడి జిల్లా సెక్రటరీ రాంచందర్ ఆసిఫాబాద్ జిల్లా ఆర్గనైజషన్ సెక్రటరీ ఆత్రం ధర్మారావు జాయింట్ సెక్రటరీ ఆత్రం లింగు అన్ని మండలాల అధ్యక్షులు కార్యదర్శి లు సెక్రటరీ తోడసం భీర్షవ్ తెలిపారు%ఎవశ్రీశ్రీ అశీ%.9441734946.7569183304 కు సంప్రదించండి

## మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఖానాపూర్ నవంబర్ 23 సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాల లో 1975 నుండి ఇంటర్ మరియు డిగ్రీ చదివిన పూర్వ విద్యార్థులు అందరు ఆత్మీయ సమ్మేళనం లో ఫాల్గొని విజయవంతం చేయాలని ప నిర్వహణ కమిటీ కో కన్వీనర్ వాల్టా కిషన్ ఒక పత్రిక ప్రకటన లో తెలిపారు. 27 నవంబర్ 2022 నాడు మంచిర్యాల లోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో జరిగే పూర్వ విద్యార్థుల సమ్మేళనం లో అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటలకు వరకు నిర్వహించడం జరుగుతుందని, మంచిర్యాల డిగ్రీ కళాశాల లో చదువుకోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నివాసం ఉంటున్న ప్రతి ఒక్కరు ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని, సమ్మేళనం కి చెందిన సమాచారం కోసం 9441728535 చరవాణి లో సంప్రదించాలని వాల్టా కిషన్ తెలిపారు.

## సిసి రోడ్ ప్రారంభించిన కౌన్సిలర్ చింత సువర్ణఅశోక్

లక్సెట్టిపేట సూర్య మేజర్ న్యూస్ 14 వ వార్డ్ వడ్ల వాడ లో మున్సిపల్ సాదారణ నిధుల నుంచి సుమారు 2 లక్షల రూపాయల నిధుల తో సీసీ రోడ్ ను బుధవారం ప్రారంభించారు...... ఈ సందర్భంగా కౌన్సిలర్ చింత సువర్ణ అశోక్ మాట్లాడుతూ మా 14 వార్డ్ లో సీసీ రోడ్ వేస్తూనందుకు మున్సిపల్ చైర్మన్ నలమాస్ కాంతయ్య. కమిషనర్ ఆకుల వెంకటేష్ ధన్యవాదాలు తెలిపారు.... 14 వార్డ్ లో కొన్ని సమస్యలు ఉన్నాయని అవి కూడా తొందరగా చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరారు.... ఈ కార్యక్రమంలో. మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మేనేజర్ శ్రీహరి, ,వార్డ్ ప్రజలు , కో ఆప్షన్ సభ్యులు షాహీద్ అలీ. మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## పిఎం కిసాన్ కెవెసి ఆయిల్ ఫామ్ పై రైతులకు అవగాహన.

**బెజ్జూర్ నవంబర్ 23. సూర్య మేజర్ న్యూస్.**

పీఎం కిషన్ కేవైసీ ,ఆయిల్ ఫామ్ లపై రైతులకు ఏఈఓ శ్రీధర్ బుధవారం అవగాహన కల్పించారు. మండలంలోని సోమీని, కృష్ణ పెల్లి ,పాపన్నపేట్ గ్రామపంచాయతీలో పిఎం కిసాన్ కేవైసీ ,ఆయిల్ ఫామ్ లపై మొక్కలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈనెల 31న వరకు పిఎం కిసాన్ కేవైసీ రైతులు నమోదు చేసుకోవాలని కోరారు. ఆయిల్ పై మొక్కల నీటి సౌకర్యం కొరకు ప్రభుత్వం నుండి 90% సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్ ఇస్తుందని, రైతులు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్లు వడ్డే పల్లి లావణ్య, బుజాడి. శేఖర్, ఎంపిటిసి ఆత్రం సాయన్న, ఉపసర్పంచ్ దుర్గం శంకర్ ,.ఎలా అది శేఖర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పై గ్రామసభ

**చింతలమానేపల్లి ,నవంబర్ 23 సూర్య మేజర్ న్యూస్**

గ్రామ పంచాయతీ కార్యాలయం లో బుదవారం ఉపాధి హామీ పథకం లో భాగంగా యాక్షన్ ప్లాన్ మీద పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ డుబ్బుల నానయ్యా,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు డుబ్బుల వెంకయ్య హాజరైయ్యారు,ఉపాధి హామీ పథకం లో 2023-24సంభందించిన పనుల గురించి చర్చించారు, ఈ కార్యక్రమంలో ఏపిఓ గోవర్ధన్ సింగ్, పంచాయతీ సెక్రటరీ ఆసిఫ్ అలీ,సహకార సొసైటీ బ్యాంక్ వైస్ చైర్మన్ టోబ్రే మారుతి,అరె కుల సంఘం మండల అధ్యక్షుడు టోమ్రే శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మేకల ప్రసాద్ లహాంచు,సురేష్,దివాకర్-విలాస్, గ్రామం పంచాయితీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశానికి అధికారుల డుమ్మా

**బాసర నవంబర్ 23 సూర్య మేజర్ న్యూస్**

బాసర మండల సర్వసభ సమావేశం 11 గంటలకు ప్రారంభించాల్సి ఉండగా 12 గంటలకు ప్రారంభమైంది. అయినా అధికారులు రాకపోవడం పట్ల బాసర మండల ప్రజలు అగ్ర వ్యక్తం చేస్తున్నారు



ఇక్కడ ఉన్న సమస్యలపై చర్చించడానికి నిర్వహించిన సమావేశాల పట్ల అధికారులు నిర్లక్ష్యం చేయడం వలన మండల అభివృద్ధి వాళ్లకు పట్టింపు లేకపోవడం పై అధికారులపై చర్య తీసుకోవాలని మండల కేంద్ర ప్రజలు కోరుకుంటున్నారు మండల పరిషత్ అధ్యక్షుడు సునీత అధ్యక్షతన ప్రారంభమైన సమావేశానికి ముఖ్య అధికారులు గైరాజరయ్యారు. సుమారు గంటపాటు వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు ఎంపీటీసీలు సమావేశానికి ముందస్తుగా వచ్చినప్పటికీ అధికారులు రాకపోవడంపై ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మండలంలో పర్యటించిన ఎంఎల్ఏ

**జన్నారం నవంబర్ 23 సూర్య మేజర్ న్యూస్**

జన్నారం మండలంలో ఖానాపూర్ శాసనసభ్యురాలు అజ్మీర రేఖానాయక్ పర్యటించారు. బుదవారం రోజున ఖానాపూర్ ఎం ఎల్ ఏ అజ్మీర రేఖానాయక్ మండలంలో పలు అబివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. మండలంలోని చింతగూడ గ్రామంలో ముదిరాజ్ కుల సంఘ నూతన భవనానికి భుమిపుజ చేశారు. అదేవిదంగా చింతగూడ ఫాక్స్ వద్ద వరిదాన్యం కొనుగోలు కేంద్రాన్ని



ప్రారంబించారు అనంతరం గల్ఫ్ అసోసియేషన్ బవనానికి భూమి పూజ చేశారు.అనంతరం గిరిజనులకు మంజూరైన దండారి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని తెరాస ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల అబివృద్ధికి కృషి చేస్తుందని బంగారుతెలంగాణా సాదన దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జన్నారం మార్కెట్ కమిటి చైర్మెన్ సిపతి పద్మ బుచ్చన్న జిల్లా యం పి టి సి ల సంఘం అద్యక్షులు ఎం డి రియజోద్దిన్ మండల సర్పంచుల సంఘం అద్యక్షులు జాడి గంగాధర్ చింతగూడ పి ఏ సి ఎస్ చర్మెన్ నాసాని రాజన్న జన్నారం తపాలాపూర్ గ్రామ సర్పంచులు బుసనవేని గంగాధర్ నైనాల తిరుపతి పార్టి మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్దన్ పార్టి జిల్లా మండల నాయకులు ముత్యం సతీష్ మున్వర్ భరత్ వినయ్ మల్క లక్ష్మణ్ ఒల్లాల నర్సాగౌడ్ సిపతి ఆనందం సాదుపాష రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సత్యసాయి జయంతి వేడుకలు

**జన్నారం నవంబర్ 23 సూర్య మేజర్ న్యూస్**

జన్నారం మండలకేంద్రంలో శ్రీ సత్యసాయి 97 వ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. బుదవారం రోజున మండల శ్రీ సత్య సాయి సేవా సమితి అద్వర్యంలో శ్రీ సత్య సాయి 97 వ జన్మదినం సందర్భంగా మండలకేంద్రంలోని శ్రీ ఆంజనేయస్వామి శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో పురోహితులు గుండి గణేష్ శర్మ దత్తు శర్మ ల అద్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి ఫోటో వద్ద ప్రత్యేక పూజాదులు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సత్యసాయి సేవాసమితి సబ్యులు కొమురవెల్లి మోహన్ దంపతులు అన్నదాన చేశారు. ఈ కార్యక్రమంలో మండల సత్యసాయి సేవాసమితి అధ్యక్షులు అలయకమిటి అధ్యక్షులు జక్కు సత్తయ్య పోనకల్ సర్పంచ్ జక్కు భుమేష్ అలయకమిటి సబ్యులు గుండ లచ్చన్న గౌరిశెట్టి నారాయణ గుండ సుదాకర్ కొత్త వేణుగోపాల్ సత్యసాయి సేవాసమితి సబ్యులు కొమురవెల్లి అంజన్న రంగ శ్రీనివాస్ కొమురవెల్లి లచ్చన్న గంగం కుమారస్వామి మాదంశెట్టి కిషన్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ ఉపాధి హామీ గ్రామసభ

**సారంగాపూర్ నవంబర్ 23 సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనుల ప్రణాళిక ఆమోదానికి సంబంధించిన గ్రామసభను బుధవారం నిర్వహించారు. 2023 - 24 సంవత్సరానికి సంబంధించి గ్రామంలో చేపట్టబోయే పనులపై చర్చించారు. రూ. 1.40 కోట్లతో బడ్జెట్ ప్రణాళిక రూపొందించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ అట్లా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీ పథకంలో పని కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుజాత నర్సారెడ్డి, ఎంపీడీఓ సరోజ, ఏపీఓ లక్ష్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శి గోపి తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాస్థాయి కళోత్సవంలో స్లేట్ విద్యార్థులు ప్రతిభ

**జన్నారం నవంబర్ 23 సూర్య మేజర్ న్యూస్**

జిల్లాస్థాయి కళోత్సవం పోటిలలో మండలకేంద్రంలోని స్లేట్ ఆంగ్లమ పాటశాల విద్యార్థులు ప్రతిబను చాటారు. తెలంగాణా ప్రభుత్వం విద్యార్థులలోని కళను వెలికి తీయడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మండల జిల్లా రాష్ట్రస్థాయి లలో విద్యార్థులకు కలోత్సవ పోటీలను నిర్వహిస్తున్నారు. మంచిర్యాల జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ పోటిలలో మండలకేంద్రంలోని స్లేట్ ఆంగ్లం పాటశాల విద్యార్థులు అల్లం సాయివివేక్ పియానోలో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాదించి రాష్ట్ర స్థాయికి అర్హాత సాదించాడు. కామెర హర్షిని ఏకపాత్ర బినయంలో జిల్లాస్థాయిలో రెండవ స్థానం సాదించి రాష్ట్రస్థాయి అర్హాత సాదించింది. ఈ విద్యార్థులను జిల్లా విద్యాదికారి వెంకటేశ్వర్లు పాటశాల ప్రిన్స్ పాల్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి ఉపాద్యాయ బృందం అబినందించారు.